# ఆదిలాబాద్ సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి...

మంగళవారం 07 ఏప్రిల్ 2025 పేజీలు 07

★మంచిర్యాల ★ నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్




### ప్రజల సమస్యలను

## త్వరితగతిన పరిష్కరించాలని

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,ఏప్రిల్07,సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం,పింఛన్లు,ధరణి,భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ



అర్జీలను సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.మండల ప్రత్యేక అధికారులంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అందజేయాలన్నారు. నూతన పథకాలు అమలు, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎంపీడీవో కార్యాలయాలలో ఆఫ్ లైన్ విధానంలోనూ దరఖాస్తులను స్వీకరించాలని, దరఖాస్తుదారులకు రసీదును ఇవ్వాలన్నారు. స్వయం ఉపాధికై రాజీవ్ యువ వికాసం పథకానికి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సన్నబియ్యం పంపిణీ పథకానికి సంబంధించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మిగితా 2లో

### ప్రజావాణి దరఖాస్తుల

## పరిష్కారం పై

## పై ప్రత్యేక దృష్టి



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన జాడి శ్రీనివాస్ తన తండ్రి పేరిట నస్పూర్ శివారులో భూమి ఉందని, ఆయన మరణించినందున అట్టి భూమిని తన తల్లి పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కామన్పల్లి గ్రామానికి చెందిన నీల సత్తవ్వ తాను ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నానని, చిరునామాలో గ్రామం పేరు పొరపాటున కవ్వాల్గా నమోదు అయిందని, ఈ తప్పును సవరించి తనకు రుణం మంజూరు

మిగితా ......... 2లో

## ప్రజావాణి

### దరఖాస్తులను త్వరితగతిన

## పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం కైర్ గాం గ్రామానికి చెందిన పర్వతి మహేష్ తనకు సదరం సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లింగాపూర్ మండలం ఎల్లాపటార్ గ్రామానికి చెందిన షేక్ సుల్తాన్ తనకు 75 శాతం దివ్యాంగ ధ్రువపత్రం ఉందని, పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామం రమణరెడ్డి నగర్ కు చెందిన నక్క నిఖిల్ తనకు సదనం సర్టిఫికెట్ ఉందని దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్ కు చెందిన ఆత్రం శకుంతల తాను రెబ్బెన మండలంలోని

### అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,ఏప్రిల్07,సూర్య మేజర్ న్యూస్**



ప్రజావాణిలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా.ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజాఫిర్యాదులలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా 111 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందనీ అన్నారు.గతంలో ఎలుగుబంటి దాడిలో గాయపడిన తలమడుగు మండలంలోని వ్యక్తికి 5 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాజర్షి షా గ్రీవెన్స్‌లో అందజేశారు.వివిధ శాఖలకు సంబంధించి విద్యా, వైద్యం, మున్సిపల్, ఈడిఎస్సీ కార్పోరేషన్, విద్యుత్తు, పంచాయితి, రెవెన్యు, మహిళా శిశు సంక్షేమ శాఖ, తదితర శాఖల నుండి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు,రెవెన్యుసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### వరిధాన్యం కొనుగోలు కొరకు

## ముందస్తు ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపన్**

**మంచిర్యాల,ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఆదేశాల మేరకు వరిధాన్యం కొనుగోలు




కొరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీవర్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సజావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులు, మెప్మా అభిదారులతో కలిసి యాసంగి 2024-25 వరిధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగ్ 2024-25 సంవత్సరానికి గాను గ్రేడ్ ఎ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వేసవి అయినందున నీడ, త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు ఓ. ఆర్.ఎస్.. మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. తూకము నేయడానికి వినియోగించే ఇంటా, బాట్లు, తేమ శాతాన్ని పరిశీలించే మాయిశ్చర్ మీటర్, ప్యాడీ క్లీనర్లు, డిజిటల్ మైక్రో మీటర్, గన్నీ సంచులు సమకూర్చుకోవాలని, ఆదాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీసం 25 టార్పాలిన్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. దాన్యం తూకం చేయడానికి ముందే సంబంధిత రైతు వద్ద నుండి కూపన్, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, ఇట్టి వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేసి రశీదు జారీ వేయాలని తెలిపారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. కేంద్రానికి వచ్చిన గన్నీ సంచులను సరి చూసుకొని రిజిస్టర్లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. పరిధాన్యం కొనుగోలు వివరాలను ప్రతి రోజు ట్యాబ్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిబంధనల మేరకు నాణ్యమైన దాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.

( మిగితా...2లో )

## ఆరోగ్యకరమైన ఆరంభాలు - అశాజనక భవితవ్యాలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**




ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా “ఆరోగ్యకరమైన ఆరంభాలు- ఆశాజనక భవితవ్యాలు” అనే నినాదంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమ గోడప్రతులను జిల్లా అదనపు కలెక్టర్ సజావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, అధికారులతో కలిసి పరిష్కరించారు.

సూర్య
మంగళవారం 08 ఏప్రిల్ 2025

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పైప్రత్యేక దృష్టి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామానికి చెందిన మేకల గట్టయ్య తాను గత 50 సంవత్సరాలుగా తన సొంత భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నానని, ఇట్టి భూమికి తనకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం అక్కలపల్లి గ్రామానికి చెందిన చాపిడి అర్జయ్య తనకు గల భూమిని తన నలుగురు కుమార్తెలకు





రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా దానంగా ఇచ్చానని, వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వారికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు, బహుజన్ ముక్తి పార్టీ ప్రతినిధి మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో జిల్లాలోని మందమర్రి శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయపై విచారించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. మంచిర్యాల పట్టణం రాంనగర్ ప్రాంతానికి చెందిన ఇప్పల లచ్చయ్య తన భార్యకు వైద్య సేవల నిమిత్తం చెల్లించిన నగదును ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు చెందిన పుల్లూరి సుధాకర్ తమ వార్డులో చేపట్టిన వరద నీటి కాలువ, మురుగ కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన మురిమడుగుల, ఇమ్మాన్యుయేల్ తనకు గల భూమి నిషేధిత జాబితాలో నమోదు అయిందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం హన్మంతపల్లి గ్రామానికి చెందిన గుమ్ముల రాజేశ్వరి తన భర్త గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వెళ్ళి అకస్మాత్తుగా మృతి చెందాడని, జి.ఓ. ప్రకారం పరిహారం ఇప్పించి అదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ప్రతినిధులు తమ దరఖాస్తులో ఎరుకుల కులస్తులకు ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీలో చోటు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.రు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

తుంగెడ-3 అంగన్ వాడి కేంద్రంలో టీచర్గా విధులు నిర్వహిస్తున్నానని, అనారోగ్య కారణంగా తనను బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన మహిన్ అంజుమ్ తనకు కాగజ్ నగర్ మండలంలోని బోరిగం గ్రామ



శివారులో ఉన్న 2 ప్లాట్లు కబ్జాకు గురైనందున తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం చోర్ పల్లి గ్రామానికి చెందిన నగరారి బాబురావు నిరుపేద అయిన తనకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లింగాపూర్ మండలం ఎల్లాపటార్ గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ మానసిక దివ్యాంగుడు అయినందున దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపన్

**మొదటి పేజీ తరువాయ...**

సన్నరకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఎర్ర రంగు దారంతో, దొడ్డురకం ధాన్యం నిల్వ చేసే గోనె సంచులను ఆరుపచ్చ రకం దారంతో కుట్టువేయాలని, సన్నరకం ధాన్యం నింపే గోనె సంచులను 'ఎస్' అని ముద్రించడంతో పాటు కొనుగోలు కేంద్రం కోడ్ వ్రాయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు నీరు నిల్వ లేని ఎత్తైన ప్రదేశాలలో వాహన రాకపోకలకు అనువుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కేంద్రం పేరు, కోడ్, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు కల్లాలలో ధాన్యాన్ని అరబెట్టి తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలించుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. బౌలు రైతులు పట్టేదారుతో కలిసి సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాతనే కొనుగోలు కేంద్రాలకు రావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు ప్రక్రియకు కావలసిన తూకం యంత్రాలు, తేమ శాతం మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లను తీసుకోవాలని, వ్యవసాయ శాఖ పరిధిలో సన్నరకం, దొడ్డురకం గుర్తించి ధృవీకరణ పత్రం అందించాలని, పంట కోత సమయంలో హార్వెస్టర్ నియంత్రణ వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టడంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ద్వారా పరీక్షించబడి ధృవీకరించబడిన తూకం యంత్రాలను మాత్రమే కొనుగోలు ప్రక్రియలో వినియోగించాలని, కొనుగోలు కేంద్రాలలో మాన్యువల్ తూరం జరుగకుండా డిజిటల్ తూకం యంత్రాల ద్వారా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇ.కె.పి. ఆధ్వర్యంలో 104 దొడ్డురకం, 90 సన్నరకం కొనుగోలు కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 80 దాదురకం, 39 సన్నరకం, మెప్మా ఆధ్వర్యంలో 4 దొడ్డురకం, 2 సన్నరకం కొనుగోలు కేంద్రాలతో మొత్తం 319 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన వారికి, సి.ఎం.ఆర్. బెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయింపు జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచుల నిర్వహణ పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, ఎ.పి.ఎం.లు, సి.సి.లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులు, పర్యవేక్షక అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఆరోగ్యకరమైన ఆరంభాలు
## ఆశజనక భవితవ్యాలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడినందున ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పత్తి శాతం తగ్గుతుందని, ఈ పరిస్థితి అందోళన స్థాయిలో ఉన్నందున మాతాశిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తల్లి-బిడ్డ లను ఒకే యూనిట్ తీసుకొని సేవలు అందించాలని, దేశ సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు తల్లి-బిడ్డలు అత్యవసరమని, మాతృ, నవజాత శిశువులు, 5 సం?ల లోపు పిల్లల మరణాలను తగ్గించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నాణ్యమైన ప్రసూతి సంరక్షణ, స్త్రీకి సురక్షిత గర్భధారణ, ఆరోగ్యకరమైన ప్రసవం ప్రాథమిక హక్కులు అని, ఆరోగ్యంగా పుట్టిన బిడ్డ ఆరోగ్యకరమైన వారిగా, యువతగా మనకు కనిపిస్తుందని, ఒక దేశం అభివృద్ధి చెందిందని చెప్పే ప్రాతిపదిక ఆ దేశపు శిశు మరణాల రేటుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. మాతా శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం, ఆరోగ్య కార్యకర్తలకు, వైద్యులకు శిక్షణ అందించడం, అందుబాటులో ఆరోగ్య కేంద్రాలు, నాణ్యమైన ప్రసవ పూర్వ సేవలు, గర్భిణీగా ఉన్నప్పుడు 16-22 వారాల మధ్య టిఫా స్కాన్ చేయడం ద్వారా గర్భస్థ పిండం పెరుగుదల, సమస్యలను ముందుగా గుర్తించవచ్చని, జిల్లాలో అల్ట్రాసౌండ్, రక్త, మూత్ర పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కర శాతం, హెచ్.బి., ఎ.జి., హెచ్.ఐ.వి. పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రసవం అనంతరం వైద్య సేవలు అందిస్తున్నామని, నవజాత శిశువు సంరక్షణ కోసం పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా తల్లి పాలు అందించడంతో పాటు బిడ్డ శరీర ఉష్ణోగ్రత కాపాడటం, బొడ్డు తాడు సంరక్షణ చర్యలు చేపడుతూ చిన్న పిల్లల వైద్య నిపుణుల ద్వారా సేవలు అందిస్తున్నామని అన్నారు. కుటుంబ నియంత్రణలో మహిళలు తమ పునరుత్పత్తి, ఆరోగ్యం గురించి సమాచారంతో పాటు కుటుంబ నియంత్రణ సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో దేశంలో తెలంగాణ, రాష్ట్రంలో మంచిర్యాల జిల్లా ముందు స్థానంలో ఉందని, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలలో తల్లి-బిడ్డ ఆరోగ్యంలో ఎంతో మార్పు వచ్చిందని, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్, జనని శిశు సంరక్షణ, జనని సురక్ష యోజన, ఆరోగ్యలక్ష్మి, రాష్ట్రీయ బాల స్వాస్థ, సురక్షిత మాతృత్వం కార్యక్రమాల ద్వారా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం, సిజేరియన్లను తగ్గించడం, నవజాత శిశు సంరక్షణ కోసం ప్రత్యేక ఎస్.ఎన్.సి.యు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం. హైరిస్క్ గర్భవతులను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా వైద్య సేవలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు అనిత, ప్రసాద్, కృపాబాయి, సీతారామరాజు, మాస్మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొర్రమీను సాగు కొరకు దరఖాస్తుల స్వీకరణ
## - జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. అవినాష్

**మంచిర్యాల,ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

మత్స్య పరిశ్రమలో పని చేస్తున్న ఔత్సాహికులు మత్స్యకారులు / మత్స్య రైతులు / హోల్సేల్ / రిటైల్ చేపల విక్రయదారులు / చేప పిల్లలు ఉత్పత్తి చేయువారిలో ఆసక్తి గల వారి నుండి కొర్రమీను సాగును చేసేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. అవినాష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాను ముర్రెల్ క్లస్టర్గా ఏర్పాటు చేసేందుకు గుర్తించడం జరిగిందని, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా సాధారణ (జనరల్) క్యాటగిరీ-40 శాతం, ఎస్.సి./ ఎస్.టి./ మహిళ క్యాటగిరీ-60 శాతం రాయితీపై 3 హచరి యూనిట్లు, 10 హెక్టార్లు చేపల పెంపకం చెరువులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు మత్స్యశాఖ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని, వివరాలకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-8లో గల జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

### టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా
## అర్జీలను స్వీకరించిన
### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10:30 నుంచి 11:00 గంటల వరకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం టెలిఫోన్ ప్రజావాణి ద్వారా 10 మంది దరఖాస్తుదారులు తమ అర్జీలను సమర్పించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వివేకవర్ధిని డిగ్రీ కళాశాల ప్రేమ పూర్వక వీడ్కోలు సభ

**మందమర్రి, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



హుషారెత్తించిన నృత్యా లతో మంచిర్యాల వివేకవర్ధిని పీజీ, డిగ్రీ కళాశాల ప్రేమపూర్వక వీడ్కోలు సమావేశాన్ని సోమవారం మందమర్రి పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారీ మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను తోటి విద్యార్థులను ఎన్నటికీ మరువరాదని అన్నారు. ఉన్నత చదువులు చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నిరంతర కృషి క్రమశిక్షణతోనే విజయం సాధించవచ్చని, ఓర్పు అంకితభావంతో కష్టపడి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని విద్యార్థులను చైతన్యపరిచి వారి భవిష్యత్తుకు ఆశీస్సులు అందించారు. కోల్ బెల్ట్, పారిశ్రామిక ప్రాంతమైన మంచిర్యాల జిల్లాలో వివేకవర్ధిని పీజీ, డిగ్రీ కళాశాలలో అత్యుత్తమ





మైన విద్యతోపాటు విద్యార్థికి ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాన్ని, అత్యుత్తమైన ఉపాధ్యాయు లచే అందిం చడం జరుగు తుందనివారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఈ సమావేశంలో హుషా రెత్తించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు సతీష్, రాజేష్, శారీన, శ్రీలేఖ, సమీర్, చైతన్య, రాజేష్ వంశీ, చిరంజీవి, పవిత్ర, నేహా, కీర్తన, తాజ్‌బాబా కళాశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - ఎంఈఓ హెలెన్ డారతి

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలు నడిపితే చర్యలు తప్పవు అని ఎంఈఓ హెలెన్ డారతి అన్నారు. సోమవారం పట్టణంలోని బ్రిలియంట్ మోడల్ హై స్కూల్ ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారని సమాచారంతో స్థానిక ఎంఈఓ హెలెన్ డారతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ నేల 15 నుంచి అన్ని పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించారు. కానీ పట్టణంలోని బ్రిలియంట్ మోడల్ హై స్కూల్ ప్రైవేటు పాఠశాల యజమాన్యం జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులకు విరుద్ధంగా యధావిధిగా విద్యార్థులకు రెండు పూటల బడిని నిర్వహించవద్దన పాఠశాల సిబ్బంది హెచ్చరించారు. ఇలాంటివి పునరావృతం అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధంగా ఏ పాఠశాలను నడుస్తున్న చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందిని పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించారు.

## కేంద్ర ప్రభుత్వ సాహకారంతోనే పేదలకు సన్న బియ్యం

### -బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్

**సారంగాపూర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**




నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గడిచిన 5 సంవత్సరాలుగా కరోనా సమయం నుండి దేశ వ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీకి సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలనే సరఫరా చేయాలి

### - మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

**సోన్, ఏప్రిల్ 7 సూర్య మేజర్ న్యూస్:**



రాబోయే వర్షాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి డీలర్లు వచ్చే వర్షాకాలం సీజన్లో నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని, షాపులలో స్టాక్ రిజిస్టర్ లను, స్టాక్ బోర్డులను, షాపు పేరు గల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఫర్టిలైజర్ అమ్మే డీలర్లు పి ఓ ఎస్ మిషన్లో, స్టాక్ రిజిస్టర్ లలో ఒకే విధంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్య క్రమంలో ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మళ్ళీ గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్రంలో మళ్ళీ గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని మాజీ ఎమ్మెల్యే ,మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు.సోమవారం పట్టణంలోని మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ నెల 27 న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ 25 వ రజతోత్సవ మహాసభకు మంచిర్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ కి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్లు ,కౌన్సిలర్లు,నియోజకవర్గ, మండల, పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**లక్షెట్టిపేట, ఏప్రిల్07, సూర్య మేజర్ న్యూస్:**

మండలం లోని పాత కొత్త కొమ్ముగూడెం, మున్సిపాలిటీ లోని పలు వార్డ్ లలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్, అభియన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ముఖ్య అతిథి గా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, కలసికట్టుగా పోరాడి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి




కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పింగళి రమేష్,మండల అధ్యక్షులు ఎండి ఆరిఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణచందర్ రావు, చింత అశోక్ కుమార్, నాగభూషణం, జిల్లా ఆర్టిఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షులు అనిల్, పట్టణ యూత్ అధ్యక్షులు రాందేని వెంకటేష్, యూత్ అధ్యక్షులు బొప్పు సుమన్, సందేలా సురేష్, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, సురేష్ నాయక్, బియ్యల తిరుపతి, కందుల మోహన్, రాజు, కాంగ్రెస్ నాయకులు అన్నం చిన్నాన్న, మండల, మున్సిపాలిటీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**నేరడిగొండ ఏప్రిల్ 7 సూర్య మేజర్ న్యూస్ :**




మండలంలోని వాంకిడి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పైలట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ఘనంగా గ్రామస్తులు స్వాగతం పలికారు ఎమ్మెల్యే వాంకిడి గ్రామాన్ని కాలినడకన తిరుగుతూ పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇండ్లు వచ్చేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎవరు ఆందోళన చందవద్దని అన్నారు. గ్రామంలో ప్రతి సందు సందులో సిసి రోడ్లు పూర్తి అవుతాయని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కోటి రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నానక్ సింగ్ , మాజీ సర్పంచ్ రాజ్, విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, పండరి, గులాబ్,నజీర్, భారత్, గ్రామస్తులు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

## విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్కుల పంపిణీ


**కాగజ్‌నగర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్‌నగర్ మండలంలోని బట్టుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కాగజ్నగర్ పట్టణానికి చెందిన వెరైటీ షాపు యాజమాన్యం వారు 2000నోటుబుక్కులను విద్యార్థులకు డొనేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లీశ్వరి జడ్పీహెచ్ఎస్ సీనియర్ ఉపాధ్యాయుడు తూడూరు నాగేశ్వరరావు , జువాజిగూడ ప్రధానోపాధ్యాయుడు ముంజం రమేష్ , పాఠశాల ఉపాధ్యాయులు పెరుగు విలాస్, రౌతు సత్యనారాయణ , పుష్పలత , విద్యార్థులు పాల్గొన్నారు

## బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న నకిలీ రిజిస్ట్రేషన్లు ఆపాలి...

**- ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న నకిలీ రిజిస్ట్రేషన్ లను ఆపాలని కమిషనర్ అండ్ ఇన్స్పెక్టర్, జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపు కార్యాలయం హైదరాబాద్ వారికి వినతి పత్రం అందజేసిన ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్. అనంతరం పసలేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీ మంచిర్యాల నందు జరుగుతున్న నకిలీ రిజిస్ట్రేషన్, తప్పుడు ఎన్ఓసి (ఫర్ మున్సిపల్ ఏరియా ల్యాండ్ రిజిస్ట్రేషన్) సహాయంతో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జా గురించి కమిషనర్ అండ్ ఇన్స్పెక్టర్, జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాప్ కార్యాలయం హైదరాబాద్ తెలంగాణ కు వివరించడం జరిగింది. బెల్లంపల్లి మున్సిపాలిటీ నందు సగానికి పైగా వైశాల్యం ప్రభుత్వ భూమి 170 పిపి (పరం పోగు) ఉందని దీనిని అదునుగా చేసుకుని మున్సిపాలిటీకి చెందిన బడా వ్యాపారులు, రాజకీయ నాయకులు నకిలీ పత్రాలు సృష్టించి సబ్ రిజిస్టర్ మంచిర్యాల నుండి అక్రమ రిజిస్టర్లు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఇందులో భాగంగానే బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూములు 9 గంటలు కబ్జా చేయడానికి పన్నాగం పని అందుకుగాను రిజిస్టర్ చేయడానికి వీలుగా స్థానిక బెల్లంపల్లి మండల తహసిల్దార్ నుండి తప్పుడు ఎన్ఓసి పొంది చేసుకున్నారని, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే ఇలా బడ వ్యాపారవేత్తలకు కబ్జాలకు అధికారికంగా సహకరించడం విడురంగా ఉందని, అంతేకాకుండా బెల్లంపల్లి పట్టణం పూర్తిగా సింగరేణి బొగ్గు బావి ఏరియాలో ఉందని, ఇక్కడ బహుళ అంతస్తులకు అనుమతులు లేనప్పటికీ మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చినా కూడా ఫలితం లేకుండా పోయిందని, అనుమతులు లేకుండానే ఐదు అంతస్తుల భవనాలను సైతం నిర్భయంగా నిర్మిస్తున్నారని, ఈ విషయాలపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, కావున తమరు బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న భూ అవకతవకలను నకిలీ ఇళ్ల రిజిస్ట్రేషన్లు, ఫోర్జరీ డాక్యుమెంట్లు సహాయంతో జరుగుతున్న రిజిస్ట్రేషన్ విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి సంబంధిత కబ్జా దారులపై చర్యలు తీసుకొని మరియు భూకబ్జాలకు సహకరించిన ప్రభుత్వ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు.

## నూతన ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్:**



లక్షెట్టిపేట ఎస్ఐ గా గోపతి సురేష్ సోమవారం పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంతకాలం ఎస్ఐగా పనిచేసిన సతీష్ కొమురంభీం అసిఫాబాద్ జిల్లాకు బదిలికావడంతో ఆయన స్థానంలో హాజిపూర్ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన జి.సురేష్ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి, ట్రాక్టర్లు సీజ్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



అక్రమంగా మట్టి చేరవేస్తున్న నాలుగు ట్రాక్టర్లు, ఒక జెసిబిని పట్టుకొని పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని, తాండూర్ మండలం తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. సోమవారం రోజున తాండూరు మండలం కాసిపేట శివారు భూమిలో అక్రమంగా మట్టిని తీస్తున్న జెసిబి, మట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ సిబ్బంది మైనింగ్ సిబ్బంది పట్టుకొని తాండూర్ పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని విచారణ నిమిత్తం ఎడి మైనింగ్ కు తెలియజేయడం జరుగుతుందని తాసిల్దార్ తెలియజేశారు.

## హనుమాన్ మాలధారణ స్వాములకు అన్నదానం

**మందమర్రి, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పాలచెట్టు ఏరియాలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో హనుమాన్ మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్కే ఓసి ఐఎన్టియూసి ఫిట్ సెక్రెటరీ చెప్పాల రమేష్ -జ్యోతి దంపతుల 31 వ పెళ్లి రోజును పురస్కరించుకుని హనుమాన్ స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకముందు ఆలయంలో ఆలయ పూజారులు కృష్ణకాంతాచార్యులు, శ్రీకాంతాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణకు మొదటి శత్రువులే

**- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్**

**- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణకు మొదటి నుంచి బిజెపి కాంగ్రెస్ పార్టీలు తీరని అన్యాయం చేశాయని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలో జరిగిన రజతోత్సవ సభ సన్నాహక నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేనికి బాల్క సుమన్ ముఖ్యఅతిదిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ఈ రెండు పార్టీలకు తెలంగాణ అభివృద్ధి, దేశంలో కానీ, సంక్షేమం విషయంలో కానీ పట్టింపులేదన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులపై అక్రమ కేసులు



నమోదు చేస్తు అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం ఆరాట పడుతున్నారే తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టడంలేదని మండిపడ్డారు. కార్యకర్తలు, నాయకులపై అక్రమంగా కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని, ప్రతి కార్యకర్తకు అండగా ఉండి జిల్లాలో గులాబీ సైనికులుగా పనిచేస్తానని మరోసారి తెలిపారు. కేసులకు, అక్రమ అరెస్టులకు, జైలు తమకు కొత్తేమీ కాదన్నారు. పోలీసులు ప్రభుత్వానికి తొత్తులుగా మారి సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. తనపై 40 కేసులను ప్రభుత్వం అక్రమంగా పెట్టిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారం శాశ్వతం కాదని పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమ కేసులపై పెద్దపెల్లి మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో రామగుండం కమిషనరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. మేడిగడ్డపై అతిగా స్పందించిన కేంద్రం ఎస్ఎల్బీసీ ప్రమాద సంఘటనపై కేంద్రం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలుకతృత్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, నియోజక వర్గంలోని ఏడు మండలాల ముఖ్య నాయకులు, బెల్లంపల్లి మున్సిపల్ కు చెందిన ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి పేరుతో పట్టా భూముల్లో చదును

**-హద్దు రాళ్ళు తొలగించి హద్దులు దాటి ఫెన్సింగ్**

**-మాజీ సర్పంచ్ భర్త ఘనకార్యం**

**-న్యాయం చేయాలని ప్రజావాణిలో బాధితురాలు పిర్యాదు**



**మందమర్రి, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త ఫిరోజ్, తుర్కపల్లి గ్రామానికి చెందిన ఆవుల రమేష్ లు మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో గల తన సొంత భూమిలోకి చొరబడి ట్రాక్టర్ తో దున్ని, తన హద్దు రాళ్ళను తొలగించి, భూమిని కబ్జా చేసి హద్దులు దాటి ఫెన్సింగ్ వేసిన వారిపై చర్యలు చేపట్టి, కబ్జారాయుళ్ల చెర నుండి విముక్తి కలిగించి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో మండల తహసీల్దార్ సతీష్ కుమార్ కు బాధిత వృద్ధురాలు దరఖాస్తు సమర్పించింది. ఈ సందర్భంగా బాధితురాలు మంద పద్మ తెలిపిన వివరాల ప్రకారం గత 25 ఏళ్ల క్రితం అట్టి భూమిని కొనుగోలు చేశామని, అందులో నివాసం ఏర్పాటు చేసుకుని తన కూతురు అల్లుడు మనవరాలు నివాసం ఉండేవారని, దురదృష్టవశాత్తు అల్లుడు కూతురు మృతి చెందడంతో ఇల్లు కాలి చేసి ఒంటరైన మనుమరాలు అమ్మమ్మ, బాబాయిలు సంరక్షణలో పెరిగిందని, ఇల్లు కాలిగా ఉండటంతో ఇదే అదునుగా భావించిన తుర్కపల్లి గ్రామానికి చెందిన ఆవుల రమేష్ తమ ఇల్లును సైతం తన పేరు మీదకు పట్టా చెపించుకున్నాడని, పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా నీకు మరల పట్టా చేయాలంటే కొంత నగదును ముట్ట చెప్పాలని డిమాండ్ చేయగా, గత్యంతరం లేక కొంత నగదును ముట్టజెప్పి మరల ఆవుల రమేష్ నుండి 13 సంవత్సరముల క్రితం మనుమరాలు మైనర్ కావడంతో వృద్ధురాలైన నా (మంద పద్మ) పేరు పట్టా చెపించామని, మనుమరాలి పెళ్లికి అట్టి భూమిని కట్నంగా ఇచ్చి పెళ్లి చేశామని తెలిపింది. సమస్యలు సృష్టించడం ఆవుల రమేష్ కు ఆనవాయితీగా వస్తోందని, ఇప్పుడు మరల సమస్యను సృష్టించిన ఆవుల రమేష్, మాజీ సర్పంచ్ భర్త ఫిరోజ్, ఆవుల బక్కయ్యలపై చట్టపరమైన చర్యలు చేపట్టి, తన భూమి హద్దులను సరి చేయాలని వేడుకుంది.

### సారంగపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త నిర్వాకం

పల్లెసీమల రూపురేఖలను మార్చాలని గ్రామ ప్రజల సంక్షేమం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పల్లె ప్రగతి పథకాన్ని పక్క ద్రోవ పట్టించాడు సారంగపల్లి మాజీ సర్పంచ్ భర్త (ఫిరోజ్). పదవిని అడ్డు పెట్టుకొని ప్రభుత్వ, గ్రామ ప్రజల సొమ్ముతో తన స్నేహితునికి ఏకంగా ఎకరం భూమిలో ట్రాక్టర్ తో చదును చేసి వెంచర్ చేశాడు. అధికారుల అండదండలతో ఆడిందే ఆటగా, పాడిందే పాటగా అడిగే వారు లేరు అన్న గర్వంతో ప్రభుత్వ, ప్రజల సొమ్ముతో వెంచర్ చేసి స్నేహితునికి బహుమతిగా ఇచ్చాడు. చదును చేయడం ఒక ఎత్తు అయితే అన్యం పుణ్యం ఎరుగని వృద్ధురాలికి చెందిన పక్కన గల సర్వే నంబరు 205 లో మూడున్నర గంటలకు సంబంధించిన భూమి సరిహద్దులను తొలగించాడు. పల్లె ప్రగతి పథకంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా రోడ్డుకు అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లను తొలగించాల్సి ఉండగా, రోడ్డుకు దూరంగా ఉన్న భూమిలోకి చొచ్చుకుని వెళ్లి హద్దులను చెరిపి వృద్ధురాలికి సమస్య సృష్టించాడు. గ్రామ ప్రజల బాగోగులు చూడాల్సిన అతనే అభం శుభం ఎరుగని వృద్ధురాలికి సమస్య తెచ్చిపెట్టాడు. ఇదే అదునుగా భావించిన అతని స్నేహితుడు ఆవుల రమేష్ హద్దులు దాటి ఫెన్సింగ్ వేశాడు. వెంటనే ఆవుల రమేష్ నుండి ఆవుల బక్కయ్య అనే వ్యక్తి అదే సర్వే నెంబరులో అమ్మకం జరిపి డబ్బులు ముట్టడంతో సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నాడు. ఇట్టి విషయమై న్యాయం చేయాలని గత సంవత్సరం పోలీసులకు, ప్రజావాణిలో దరఖాస్తు చేసినప్పటికీ మాజీ సర్పంచ్ కు అధికారులకు మంచి సాన్నిహిత్యం ఉండటంతో కేసును నీరు గార్చారని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, పోలీసు ఉన్నత అధికారులు వృద్ధురాలికి అండగా నిలిచి ఏ విధంగా న్యాయం చేస్తారో వేచి చూడాలి.

## అక్రమంగా మొరం తవ్వుతున్న జెసిబి సీజ్

**జన్నారం, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోనీ ఇంధన్ పల్లి రేంజ్ బుట్టాపూర్ సమీపంలో గల వడ్డెర కాలనీలో ఇతరులకు అనుమానం రాకుండా జెసిబి తో అక్రమంగా మొరం తవ్వుతున్నట్లు సమాచారం రావడంతో




సోమవారం ఆ ప్రాంతానికి వెళ్లి జెసిబి నీ సీజ్ చేసినట్లు ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా రిజర్వ్ ఫారెస్ట్ లో గుంతలు తవ్వి 55 వేల నష్టం కలిగించారని శ్రీనివాస్ తెలిపారు. సీజ్ చేసిన జెసిబి బుట్టాపూర్ కు చెందిన ఆడే మహేష్ దని శ్రీనివాస్ తెలిపారు. జెసిబి ని ప్రస్తుతం ఇంధన్ పల్లి రేంజ్ కార్యాలయ ఆవరణలో ఉంచడం జరిగిందని తెలిపారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ ఐ మజ్జిగ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 7సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బస్టాండ్ లో మాజీ ఎంపీపీ డుబ్బుల నాన్నయ్య వారి తల్లిదండ్రులు డుబ్బుల పోచయ్య-బయ్యక జ్ఞాపకార్ధముగా



చలివేంద్రాన్ని, మజ్జిగను ఏర్పాటు చేయగా ఎస్ఐ నరేష్ పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మహేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మారుతి , సీనియర్ నాయకులు బింకారి నారాయణ, ఆరెకుల సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, డీలర్ మస్తాన్, నాయకులు పురుషోత్తం చారి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలతో పాటు ఈనెల 9న రాంజిగోండు వర్ధంతిని విజయవంతం చేయండి

**తిర్యాని, సూర్య మేజర్ న్యూస్**

తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వెడ్మ భగవంతురావు పిలుపునిచ్చారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడి అమరుడైన ఆదివాసుల ఆరాధ్య దైవం కుంరం భీమ్ నడిచిన నేల ఆయన జోడేఘాట్ లో ఈ నెల 12,13,14 తేదీలలో



నిర్వహించే ఆదివాసీ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆదివాసి ఉద్యమకారుడు మర్సుకోల అశోక్ మాట్లాడుతూ ఈ నెల 9న నిర్వహించే రాంజీ గోండు వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివాసి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు ఆంగ్లేయులకు సింహ స్వప్నంగా నిలిచిన ఆదివాసి వీరుడు మర్సుకోల రాంజీ గూండాని కొనియాడుతూ ఆయన వర్ధంతిని విజయవంతం చేసే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి గేడం సుభాష్, ఆదివాసీ నాయకులు ధర్ము, గణపతి, బోజ్జి రావు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కేంద్రం హరిస్తుందని హెచ్ఎంఎస్ ఆరోపణ - ట్రేడ్ యూనియన్ వ్యవస్థను నిర్వీర్యం చేయవద్దు

**జైపూర్,ఏప్రిల్0 7,సూర్య మేజర్ న్యూస్**


పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రం ప్రభుత్వం హరిస్తుందని హెచ్ఎంఎస్ కార్మిక నేతలు ఆరోపించారు.ట్రేడ్ యూనియన్ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సోమవారం హెచ్ఎంఎస్ కార్మిక నేతలు హెచ్చరించచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల 20న దేశవ్యాప్తంగా ఒక్కరోజు సమ్మెకు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్లుగా కుదించిందన్నారు.గత మార్చి నెల 18 నాడు ఢిల్లీలో హెచ్ఎంఎస్ యూనియన్ తో సహా అన్ని జాతీయ కార్మిక సంఘాలు ,అసంఘటిత కార్మిక సంఘాలు ఉమ్మడిగా దేశవ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో సమ్మె చేయుటకు నిర్ణయించారని పేర్కొన్నారు.



దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో కూడా కార్మికులంతా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాల తరపున విజ్ఞప్తి చేశారు.సింగరేణిలో సమ్మె విజయవంతం చేయడానికి అన్ని కార్మిక సంఘాలు కలిసికట్టుగా పనిచేసి, సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.అవసరమైతే నిరవధిక సమ్మెకు సిద్ధమై కార్మిక చట్టాలను కాపాడుకోవాలని కోరారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టడం మానుకోవాలని కార్మిక సంఘాల పక్షాన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ యూనియన్ కార్మిక నేతలు పాల్గొన్నారు.

# నిషేధిత నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలి

**- సరఫరా చేస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి - నకిలీ విత్తనాలు మరియు నకిలీ గడ్డి మందుల పై గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి- జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్**



**అసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్.**

నిషేధంలో ఉన్నటువంటి బీజీ-3( గ్లైసిల్ )నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొని రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కి వినతి పత్రం అందజేసిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో ప్రధాన పంటగా దాదాపు 3.50 లక్షల ఎకరాల్లో పత్తి ని సాగుచేస్తున్నారు. అయితే కొందరు అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నుండి నిషేధిత బీజీ-3 నకిలీ ప్రత్తి విత్తనాలను మరియు గడ్డి మందులను దిగుబడి చేసుకొని మన జిల్లాలో అమాయక రైతులకు అంటకడుతున్నారు. అయితే ఈ ప్రత్తి విత్తనాలు సాగుతో పాటు గడ్డి మందులు వినియోగంతో భూసారం తగ్గి కాన్సర్ కారకాలు భూమిలో పెరుగుతాయని అనేక పరిశోధనలో తేలింది. దీంతో నిపుణుల సూచన మేరకు ఈ నకిలీ ప్రత్తి విత్తనాలు గడ్డి మందులపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ విత్తనాల సాగుతో తాత్కాలికంగా వ్యయం తగ్గినా దీర్ఘకాలికంగా కలిగే నష్టాలే ఎక్కువ. రైతులకు అవగాహన లేకపోవడంతో వ్యాపారులు చెప్పింది విని ఎక్కువగా మోసపోతున్నారు కావున ఈ నెల( మే- జూన్ ) రోజులే వ్యవసాయానికి కీలకం రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తారు. కాబట్టి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీ లు పకడ్బందీగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేసి గ్రామ స్థాయిలో కార్డన్ సెర్చ్‌లు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలి. అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ పోలీసులు, వ్యవసాయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నకిలీ విత్తనాలని పూర్తిగా అరికట్టాలని మనవి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో యువ నాయకులు బొట్టుపల్లి సాయికృష్ణ, పిప్పిరి సమ్మన్న, టోబ్రే శ్రీకాంత్ నరేష్ తదితరులు ఉన్నారు.

## విద్యారంగంలో మనువాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలి

**- కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి మహాసభలను విజయవంతం చేయాలి**

**జైపూర్, ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్:**

ఉస్మానియా అరుణతార, యువ మేధావి కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో విద్యారంగంలో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలని పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కమిటీ పిలుపుమేరకు ఈ నెల 10 నుంచి 14 వరకు చేపట్టనున్న జార్జి రెడ్డి 53 వ వర్ధంతి మహాసభలను విజయవంతం చేయాలని సోమవారం పిలుపునిచ్చారు.జైపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల వసతి గృహం విద్యార్థినిల ఆధ్వర్యంలో గోడపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారం, దుస్తులు, వైద్యం లాంటి కనీస అవసరాలు అందరికీ సంపూర్ణంగా అందాలన్నదే జార్జిరెడ్డి ఆకాంక్ష అన్నారు.ఉస్మానియా విశ్వ విద్యాలయంలో అవినీతి, ర్యాగింగ్, గూండాల దాడులకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి గళం విప్పి పోరాడిన విద్యార్థి నాయకుడన్నారు. మతోన్మాద చీకటి కోణాలను చీల్చి చెండాడి, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చేందుకు జార్జిరెడ్డి పలు సభలు, సమావేశాలు నిర్వహించారన్నారు.ఉస్మానియా విద్యార్థి సంఘంతో మొదలైన జార్జిరెడ్డి విప్లవం.. పీడీఎస్ గా నిర్మితమై,జార్జిరెడ్డి మరణానంతరం అది పీడీఎస్ యూ గా మారిందని వివరించారు.కామ్రేడ్ జార్జిరెడ్డి ఆశయాల సాధనకై పోరాడాలని,అమరత్వాన్ని స్మరించుకుంటూ,జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల, రమ్య, కావ్య, మహేశ్వరి, ప్రసన్న, స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## గురుకృపా ఒకేషనల్

**విద్యార్థులకు క్లినికల్ ట్రైనింగ్ అనుమతి**

**భైంసా టౌన్,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎం.పి.హెచ్



డబ్ల్యూ(ఫిమేల్) మరియు మెడికల్ ల్యాబ్ టెక్నీషియల్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ద్వారా 1సంవత్సర కాల పరిమితితో కూడిన క్లినికల్ ట్రైనింగ్ ఆర్డర్ కాపీ జారీ చేయడం జరిగిందని భైంసా ఏరియా ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ యు.కాశీనాథ్ తెలిపారు.విద్యార్థులు ఈ శిక్షణ కాలంలో మెరుగైన వైద్య శిక్షణను పూర్తి చేసుకొని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గురుకృపా కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉన్నారు.

## జార్జ్ రెడ్డి వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

**వాంకిడి, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



ఈ నెల 10 నుంచి 14వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పిడిఎసు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి కోరారు. సోమవారం వాంకిడి మండలంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో సభలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటిలో మతోన్మాధం. మహిళలపై జరిగే లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప విప్లవ వీరుడు. విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్ రెడ్డి అని అన్నారు. సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఉద్యమిస్తున్న జార్జ్ రెడ్డి ఎదుగుదలను జీర్ణించుకోలేని మతోన్మాద గూండాలు హత్య చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా నిర్వహించనున్న వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కళాశాల విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎసు మండల నాయకులు సాయినాథ్, నాగరాజు, విష్ణు, గణేష్, శ్రావణి, వందన, సుమన్, ఆశ్లేషణ, పల్లవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పాలిసెట్ కోచింగ్ ప్రారంభం

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో శనివారం ఉచిత పాలిసెట్ కోచింగ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కాగజ్నగర్ మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల బెల్లంపల్లి వైస్ ప్రిన్సిపాల్ రామదాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి విద్యార్థినులతో మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో




పాలిటెక్నిక్ విద్యను అభ్యసించవచ్చని, ఇది భవిష్యత్‌లో ఇంజినీరింగ్ రెండవ సంవత్సరం ప్రవేశానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఉద్యోగ అవకాశాల పరంగా కూడా పాలిటెక్నిక్ విద్య ఎంతో ఉపయోగకరమని వివరించారు. పాలిటెక్నిక్ కళాశాల వర్క్‌షాప్ సూపరింటెండెంట్ రామదాసు మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, రైల్వే, ఎయిర్‌లైన్స్, ట్రాన్స్‌పోర్ట్, గనుల శాఖలలో పాలిటెక్నిక్ విద్యార్హతతో మంచి ఉద్యోగ అవకాశాలున్నాయని తెలిపారు. కోచింగ్ కో కన్వీనర్ వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ ఉచిత కోచింగ్ ద్వారా గ్రామీణ విద్యార్థులకు గొప్ప అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జిగా కోఆర్డినేటర్ కటుకం మధుకర్ వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సమానత్వాన్ని సాధించేందుకు విద్యే ముఖ్య ఆయుధమని, పేద, మధ్యతరగతి విద్యార్థులు పాలిసెట్, టీఎస్ఆర్జెసి లాంటి ప్రవేశ పరీక్షల ద్వారా మంచి స్థాయిలో ఉన్నత విద్యను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్, డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీనరసింహ జనార్దనులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకూరి సత్యనారాయణ, తాటి రవీందర్, పర్స చంద్రశేఖర్, వెంకటరాజనలు పాల్గొన్నారు. బోధనా సిబ్బందిలో మహమ్మద్ సాబీర్, మామిడాల శ్రీశైలం, మామిడాల తిరుపతయ్య, తవటం శ్యామ్ సుందర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



## పేద గిరిజనుడి ఇంట్లో సన్న రేషన్ బియ్యంతో వండిన అన్నం తిన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



పెద గిరిజనుని ఇంట్లో సన్న బియ్యంతో వండిన భోజనాన్ని స్వీకరించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబులి, మరియు ఎమ్మెల్సీ దండే విట్టల్ కాగజ్ నగర్ మండలంలోనీ మారుమూల గ్రామమైన ఊట్పల్లిలో ఈరోజు సన్న బియ్యం లబ్ధిదారుడైన గిరిజనుడైన మర్సకోల లింగు వాళ్ల ఇంట్లో భోజనం చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మరియు ఎమ్మెల్సీ దండే విఠల్ ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ రేషన్ షాపులో ఇచ్చే సన్న బియ్యాన్ని రెండు మూడు నెలలు పాతబడిన తర్వాత వండుకుంటే ముద్ద అయ్యే అవకాశం తక్కువని , కాబట్టి రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సన్నబియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు కలుపుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సన్న బియ్యం పథకం వల్ల ఆహార భద్రత సమకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (సివిల్ సప్లైస్ )డేవిడ్ ,కాగజ్ నగర్ ఎమ్మార్వో కిరణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న నిర్మల్ ఆర్టీసీ కండక్టర్


**నిర్మల్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు నిర్మల్ నుండి బైంసా వెళ్లింది. బస్సులో పర్సు మరిచిపోయి ఎల్. శివకుమార్ అనే ప్రయాణికుడు బైంసా లో దిగిపోయాడు. బస్సు కండక్టర్ సీటు పైనున్న పర్సును గమనించి ఫోన్ నంబర్ ఆధారంగా ప్రయాణికునిని పిలిపించి పర్స్ అందచేయడం జరిగింది. పర్సులో రూ.1200 ఆధార్ కార్డ్, పాన్ కార్డు,ఏ.టి. ఎం.కార్డులు ఉన్నాయి. బస్ కండక్టర్ ఆర్.గంగాధర్ కంట్రోలర్ పి.ఆర్.గోపాల్ సమక్షములో ప్రయాణికుడికి పర్స్ అందచేయడం జరిగింది.నిజాయితీ చాటుకున్న బస్ కండక్టర్ ఆర్.గంగాధర్ ను డిపోమేనేజర్ కే.పండరి పలువురు అభినందించారు.

## రవీంద్రఖని రైల్వే స్టేషన్ లో రైళ్ళ హాల్టింగ్ కొరకు భాజపా నాయకుల వినతి పత్రం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



క్యాతనపల్లి పరిధిలోని రవీంద్రఖని రైల్వే స్టేషన్లో బల్లర్ష - కాజీపేట్, అండమాన్ - చెన్నై ఎక్స్ ప్రెస్, వెళ్లే ట్రైన్ రవీంద్రఖని రైల్వే స్టేషన్లో నిలపాలని అదేవిధంగా రైల్వే స్టేషన్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలనీ సోమవారం మంచిర్యాల్ రైల్వే కమర్షియల్ ఇన్స్పెక్టర్ కి అరుముళ్ల పోశం ఆధ్వర్యంలో భాజపా నాయకులు మెమోరండం ఇవ్వడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో రామకృష్ణపూర్ పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్, బంగారి వేణుగోపాల్, శెట్టి రమేష్ పాల్గొన్నారు.

## సింగరేణిలో అంతర్జాతీయ వైద్య దినోత్సవం కరపత్రాల ఆవిష్కరణ

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**



ఆర్కే 8 డిస్పెన్సరీలో అంతర్జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా సోమవారం డివై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. అంతర్జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా కరపత్రాలను జనరల్ మేనేజర్ ఆవిష్కరించి, ఆర్కె 8 డిస్పెన్సరీలోని ఫిజియోథెరపీ విభాగంలో నూతన ప్యారలల్ బార్, ఫిజియో స్టెయిర్ కేస్ ల్యాడర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ రక్తదానానికి ముందుకు వచ్చిన వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న యువకులను అలాగే వివిధ గనుల నుండి రక్తదానానికి రక్తదానం చేయడానికి విచ్చేసిన 44 మంది ఉద్యోగులను ఈ సందర్భంగా అభినం దించి వారికీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరి గింది. అలాగే 56వ సారి రక్తదానం చేసిన వృత్తి శిక్షణ కేంద్రం శిక్షకులు రాజ్ కుమార్‌ని జనరల్ మేనేజర్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పదని, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇలా సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్థులకు, కిడ్నీ వ్యాధిగ్రస్థులకు, కాన్సర్ వ్యాధిగ్రస్థులకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ హాస్పిటల్ లోని నిరు పేదలకు ఉచితంగా అందిస్తున్నారని అ న్నారు. కంపెనీ ఉత్పత్తితో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటీ వారు చేస్తున్న సేవలను అభినందించారు. అలాగే సింగరేణి సంస్థ ఉద్యోగుల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఉద్యోగులకు కావలసిన అన్ని సదుపాయాలను ఎల్లవేళలా కల్పిస్తూనే ఉంటుందని, అందులో భాగంగా ఈరోజు సుమారు లక్ష రూపాయల విలువగల ఫిజియోథెరపీ ప్యారలల్ బార్, ఫిజియో స్టెయిర్ కేస్ మరియు ల్యాడర్ లను ఈరోజు ఆవిష్కరించుకోవడం జరుగుతుందని, వీటిని శ్రీరాంపూర్ ఏరియా వర్క్ షాప్ లో పనిచేస్తున్న ఉద్యోగి బ్రహ్మాచారి తయారు చేయడం అభినందించదగిన విషయమని అలాగే ఫిజియోథెరపీ కి శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల వారి కుటుంబ సభ్యులు సుమారు ప్రతిరోజు 80 మంది వచ్చి వీటిని ఉపయోగించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారి సూచనల మేరకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీని ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని, అలాగే ఆరోగ్యం అనేది తల్లి గర్భం నుండి రావాలని ప్రతి ఒక్కరూ పోషకాహారాలను తీసుకుంటూ ఆరోగ్య వంతంగా ఉండాలని శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటూ శ్రీరాంపూర్ ఏరియాను అలాగే సింగరేణిని ఆరోగ్య సింగరేణిగా చేయాలని కోరారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ వారి కరపత్రాలను ఎల్లవేళలా చదువుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమురయ్య, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా వర్క్ షాప్ డిజిఎం రవీందర్ వృత్తి శిక్షణ కేంద్రం ఎస్ఓఎం కల్లూరి వెంకట రామారావు, డివైపిఎం రాజేష్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, డాక్టర్ లోకనాథ్ రెడ్డి, పిట్ కార్యదర్శి విజయలక్ష్మి, రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**సిర్పూర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**
సిర్పూర్ నియోజకవర్గం లోని సిర్పూర్ టీ, కౌటాల మండల కేంద్రాలలోని రైతు వేదికల్లో శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు పుష్పలత, శ్రీనివాస్, భాజపా మండల అధ్యక్షులు విజయ్, మాజీ సర్పంచ్లు బండురావు, శ్యామల, గురుదాస్, కవిరాజ్, శ్రీను, మధు, విజయ్, చొకారామ్, శంకర్, అశోక్, మహేష్, రంగన్న, జావిద్, భూమన్న, నాగేందర్, శంకర్, సాయి, అశోక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రభుత్వ మాత, శిశు సంరక్షణ ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ

**- ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలను అందించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్.**



ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక ప్రభుత్వ మాత, శిశు సంరక్షణ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎస్ఎన్ సియు, పోస్ట్ ఆపరేషన్, ఇంజక్షన్ వార్డులను పరిశీలించి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వైద్య చికిత్సలు, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను సంఖ్యను పెంచాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవుట్ పోస్ట్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రోగులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆసుపత్రి వైద్యులు డా. సరోజ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల్లారా మా బాధను అర్థం చేసుకోరా..?

**- ప్రత్యేక అధికారి పాలనలోనైనా మా సమస్య పరిష్కరించబడుతుందా?**

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ మున్సిపల్ డ్రైనేజీ మురుగునీరు మా ఇళ్లలోకి చేరి మేము రోగాల బారిన పడుతున్నాము అని భట్పల్లి గ్రామ పంచాయతీ



పరిధిలోని లక్ష్మీనగర్ వాసులు గత రెండు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమస్యపై మీడియాతో సహా ఎందరికో తెలుపుకుంటూ వస్తున్నాం అయినా మా సమస్య తీర్చే నాథుడే కరువైపోయాడని వాపోయారు.కాగజ్నగర్ మునిసిపల్ ప్రాంతం నుండి వచ్చే డ్రైనేజీ మరియు మురుగు నీరు మా ప్రాంతంలోకి ప్రవహించి, రోడ్లపై నిలిచిపోతోంది. ఇది ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదాలను కలిగించడమే కాకుండా, ప్రతి రోజూ మాకు అశాంతిని కలిగిస్తోంది. వర్షాకాలంలో నీటి స్థాయి 3-4 అడుగుల వరకు పెరిగి ఇళ్లలోకి



ప్రవేశించి గోడలు, ఫ్లోర్లు, వస్తువులకు నష్టం కలిగిస్తోంది.మేము మునిసిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం మరియు రెండు నెలల క్రితం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కూడా సంప్రదించాము. వారికి వినతి పత్రాలు కూడా సమర్పించాం, అయినా మా సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఇలాగే ఉంది. ఎన్నో సార్లు గుర్తు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి ఫలితాలూ కనిపించలేదు.మేము ఈ విషయాన్ని ప్రత్యేకంగా తెలియజేయాలనుకుంటున్నాం.మునిసిపాలిటీ మురుగు నీటిని సరైన మార్గం లేకుండా మా గ్రామము వైపుకు మళ్లించింది.దాంతో 3-4 అడుగుల వరకు నీరు నిలిచిపోయి, దోమలు, పాములు,మురుగు వాసన లాంటి ప్రమాదాలు పెరిగాయి.అనేక ఇళ్లకు నిర్మాణపరంగా నష్టం వాటిల్లింది. ప్రజలు అసహనకరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు.ప్రభుత్వ శాఖల నిర్లక్ష్యం, సమన్వయం లోపం వల్ల మేము తీవ్ర నిరాశకు లోనయ్యాము. ఈ నిరసన మా మనోవేదనను వినిపించడానికే కాకుండా, మాకు సహకరించి మా యొక్క సమస్యను వార్తల ద్వారా, ఈ సమస్యపై తమ కథనాల ద్వారా ప్రభుత్వాన్ని స్పందించేందుకు ప్రేరేపించాలని విలేకరులను కోరిన గ్రామ ప్రజలు.ఆశతో, అభ్యర్థనతో, ఎదురుచూస్తున్న బట్టుపల్లి గ్రామ పంచాయతీ లక్ష్మీ నగర్ నివాసితులు.

## పైలెట్ ప్రాజెక్టు కింద నవేగామ్ గ్రామం ఎంపిక

**- అరులైన ప్రతి పేదవారికి ఇల్లు కట్టిస్తాం.ఆడే గజేందర్.**

**నేరడిగొండ ఏప్రిల్. 7. సూర్య మేజర్ న్యూస్:**

బోథ్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో అరులైన పేద వారందరికీ ఇల్లు కట్టించి తీరుతామని బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. ఇచ్చోడ మండలంలోని నువ్వేగా గ్రామానికి చెందిన గ్రామస్తులు నాయకులు సోమవారం నేరడిగొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆడే గజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని నవ్వేగం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎన్నుకున్నందుకు గ్రామస్తులు ఆడే గజేందర్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇల్లు కట్టి ఇస్తామని హామీ ఇచ్చారు నవేగం గ్రామానికి త్వరలో వస్తానని గ్రామంలో ఉన్న సమస్యలను తనకు తెలిపితే పరిష్కరిస్తానని తెలిపారు గజేందర్ ను కలిసిన వారిలో నాయకులు ప్రవీణ్ పాటిల్, రామారావు, గుండిబా, దిగంబర్ పాటిల్, బాపుష్, భారత్ జమిందార్, లక్ష్మణ్, దుంగేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్ :**




బాలికలు సకాలంలో పోషక ఆహారం తీసుకుంటూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల ఉన్నత పాఠశాలలో మహిళ, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పింకీస్ ఫౌండేషన్ సహకారంతో నవిసమ్మన్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన బాలికలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, పింకీస్ ఫౌండేషన్ మేనేజర్ భార్గవి బట్నగర్, కార్యదర్శి పండిట్ శాలిని గుప్తా,అధ్యక్షులు అరుణ్గుప్తాలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,సకాలంలో పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో, క్రీడారంగంలోఎంచుకున్న రంగాలలో రాణించవచ్చని తెలిపారు. పింకీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని 35 పాఠశాలలను సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థినులు ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుద్ధ్య సూత్రాలను పాటించాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువులో రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల కమిషనర్ ఉదయ్బాబు,జిల్లాసాధికారతకేంద్రం సమన్వయకర్త శారద, పాఠశాలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,బాలికలు పాల్గొన్నారు.

## ఎస్ టి పి పి కరాటే కేంద్రం గ్రేడింగ్ టెస్టులు



**జైపూర్, ఏప్రిల్ 07 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల కేంద్రం ఎస్ టి పి పి లోని కరాటే శిక్షణ కేంద్రం ఓపెన్ ఆడిటోరియంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పవర్ ప్లాంట్ సింగరేణి జనరల్ మేనేజర్ కొండారెడ్డి శ్రీనివాసులు హాజరై, కరాటే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు గ్రేడ్ బెల్టులు సర్టిఫికెట్లు అందజేశారు.జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ కి ఎంపికైన విద్యార్థిని జనని నుంచి ప్రత్యేకంగా అభినందించారు.కరాటే కోచ్ శివ మహేష్ మాట్లాడుతూ దారవత్ పంతుల ప్రోత్సాహం వల్ల కరాట కేంద్రం ఈ స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పవర్ మేక్ ప్రైవేట్ కంపెనీ ఉద్యోగుల పిల్లలు, సిఐఎస్ఎఫ్ ఉద్యోగుల పిల్లలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కరాట శిక్షణ పొందినారన్నారు.విద్యార్థిని కరాట కేంద్రం నుండి జాతీయ స్థాయికి ఎంపికై శిక్షణ కేంద్రానికి గర్వకారణంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో డి జి ఎం రాజేష్ , జెంట్సోరియో స్టైల్ చీఫ్ కోచ్ రాజనర్స్ , జూల శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేసిన కానిస్టేబుల్ రమేశ

**భైంసా టౌన్,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో వర్షిణి(23)అనే పేషంట్ కు రక్తము తక్కువ అవడం వలన డాక్టర్ కాశీనాథ్ చెప్పగానే పోలీసు వ్యవస్థలో డ్యూటీ చేస్తూ తనవంతు సమాజం కోసం సేవ చేస్తా అని ఫోన్ చెసిన వెంటనే తానూర్ నుండి కానిస్టేబుల్ రమేశ్ స్పందించి గవర్నమెంట్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తము ఇచ్చి ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది.రక్తం ఇచ్చిన దాత రమేష్కు రోగి బంధువులు,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది శ్రీనివాస్,బ్లడ్ డోనార్స్ గ్రూప్ నిర్వాహకులు సురేష్ అభినందించారు.

## అధ్యాపకులు సుధాకర్ సేవలు మరువలేనివి- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా టౌన్,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య (కామర్స్) శాస్త్ర అధ్యాపకులు గుంత సుధాకర్ సన్మాన మహెూత్సవ కార్యక్రమం కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో సుధాకర్ సేవలు మరువలేనివి అని కొనియాడారు.అంతేకాకుండా ఉద్యోగ విరమణ అంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.భైంసా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అవినాష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది విద్యావ్యవస్థలో లేదని విద్యా వ్యవస్థ అంటేనే సమాజానికి గౌరవనీయ స్థానమని అలాంటి బాధ్యతను దిగ్విజయంగా పూర్తి చేసిన అధ్యాపకులు సుధాకర్ ను అభినందించారు.పూర్వ ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ సుధాకర్ సేవల్ని కొనియాడుతూ కళాశాల ప్రారంభ స్థితిలో ఎదుర్కొన్న అనేక ఇబ్బందులను అధిగమిస్తూ కళాశాలను సుందరంగా తీర్చిదిద్దడంలో వారు చేసిన కృషి వెలకట్టలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మన కళాశాలకు సుధీర్ఘ సేవలందించి కళాశాల ఎటువంటి వసతులు లేనటువంటి సమయంలో కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విద్యార్థులు ఉన్నతికై నిరంతరం కృషిచేసి ఎందరో స్థానిక నాయకుల మన్ననలు పొంది ఇటు అధ్యాపకుల పట్ల నిరంతరం సానుకూల స్వభావంతో వారిని ప్రోత్సహిస్తూ ఒక స్థితప్రజ్ఞుడిగా ఎందరో విద్యార్థుల కు ఆదర్శనీయుడుగా నిలిచి కళాశాలకు న్యాక్ బి గ్రేడ్ రావడంలో తాను ఎంతో కృషిచేసి ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి సదా ఆయురారోగ్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలని వారన్నారు. వారు ఈ కళాశాలకు చేసిన సేవలను మాటలలో చెప్పలేమని వారి అవసరం ఎంతో ఈ కళాశాలకు ఉందని అటువంటి వారు ఈ కళాశాలను ఎప్పటికీ గుర్తుంచుకొని అవసరమైతే వారి సేవలు అందించాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐడి కళాశాల,నిర్మల్ ప్రిన్సిపాల్ డా యం సుధాకర్,పూర్వ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ ఇక్కడ పనిచేసిన పూర్వ అధ్యాపకులు,ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు వారి ఆత్మీయ బంధువులు శ్రేయోభిలాషులు ఇంకా ఎందరో ఈ కార్యక్రమంలో పాల్గొని వారిని సభాముఖంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు మరియు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు వారి సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు అందించారు ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.